REGD. NO. M. 3152

7-8-53 శుక్రవారం

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 32 |
|---|---|---|

## జిల్లాలో కలరా ఉధృతం

### నెల్లూరు, కోవూరు, వెంకటగిరి తాలూకాల్లో తీవ్రత

నెల్లూరుజిల్లాలో కలరా చాల తీవ్రంగావుంది. అధికార్ల లెక్కనుబట్టి జులై 15 తేది నుండి ఆగస్టు 6 తేదివరకు జిల్లాలో మొత్తం 171 మందికి తగులగా 81 మందిమరణించారు. నెల్లూరు, కోవూరు, వెంకటగిరితాలూకాలలో యీవ్యాధి ఎక్కువగా వ్యాపించివుంది. నెల్లూరు, కోవూరు, వెంకటగిరిటౌన్లలో ఎక్కువగావుంది. తాలూకాలవారి వివరం:- 6 వ పేజీలో.

# ఆంధ్ర అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ మార్పు?

## అది జరగనిదే ప్రజాస్వామ్య మంత్రివర్గం ఏర్పడదా?

ముఖ్యమంత్రి అవుతామనే ఆశ సంజీవరెడ్డి గారికి రోజురోజుకు సన్నగిలుతున్నది.

ఏకగ్రీవంగా పార్టీ నాయకునిగా ఎన్నికై, లోక్‌పార్టీ సహకార సభ్యులుగా చేరినప్పటికి కూడా విశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకొని, ఆంధ్రరాష్ట్రంలో ఎదురులేని ఏకైక నాయకుడుగా మర్యాదలందుకుంటూ, ఢిల్లీలో కూడా గుర్తింపబడ్డ సంజీవరెడ్డిగారి నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

సంజీవరెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి అగుటకు తామేమి మాటివ్వలేదని రంగా, ప్రకాశంగారలు, హైదరాబాద్ విమానాశ్రయంలో పత్రికావిలేకరులతో చెప్పడం ఢిల్లీలో కొంత సంచలనాన్ని కల్గించింది. సంజీవరెడ్డిగారి అభిమానవర్గాలకు ఆశాభంగంకూడా కలిగింది. అందువల్లనే ఏమో సంజీవరెడ్డిగారు మొన్న రాజమండ్రిలో క్రొత్తగావచ్చిన చీలికల్ని గూర్చి మాట్లాడుతూ పెద్దలు ఢిల్లీలోవుండగా, తాను వుండలేక పరుగెత్తివచ్చానన్నారు. హైదరాబాద్‌లో వారు ఆ మాట చెప్పకుంటే, ఢిల్లీలో ముగ్గురునాయకులు కలసి సంప్రతింపులు సాగించివుండరు కేమో!

★

ముఖ్యమంత్రిత్వాన్ని గూర్చి రంగా, ప్రకాశంగారలు ఆవిధంగాచెప్తే, లోక్‌పార్టీ కార్యదర్శి యస్. వి. నాయుడు అసలు పార్టీ నాయకత్వానికికూడా ఎసరు పెట్టాడు. అందరూకలసి ఎన్నుకున్న వారే నాయకుడు కావాలన్నాడు. అయితే యిందులో ఆలోచించదగింది ఒకటుంది. కాంగ్రెస్ సభ్యులు సంజీవరెడ్డిగారిని నాయకుడుగా ఎన్నుకున్నారు. లోక్‌పార్టీ ఆయనపై విశ్వాసం ప్రకటించింది. అందువల్ల ఆయన కాంగ్రెస్ పార్టీకి నాయకుడు. మంత్రివర్గ నిర్మాణంలో ప్రజాసోషలిస్టుపార్టీ సహకరించేట్లయితే వారు కాంగ్రెస్ పార్టీలో సహకార సభ్యులుగా చేరరుకాబట్టి. ఏదో ఒక

> **ఆంధ్ర రాజకీయాలు**
>
> ★
>
> [మా రాజకీయపరిశీలకుడు]

ఒప్పందంతో ముఖ్యమంత్రి కాదగిన వ్యక్తిని నిర్ణయించవలసి వుంటుంది. అందువల్లనే సంజీవరెడ్డిగారు వుండే కీలకమంతా ప్రకాశంగారివద్ద వున్నదని, ఆయనతో ప్రత్యేకంగా సన్నిహితత్వం పెంపొందించుకుంటుంటే, అసలు సంజీవరెడ్డిగారు కాంగ్రెస్‌పార్టీలో అధిక సంఖ్యాకుల విశ్వాసాన్ని పొందుతున్నాడా అనేసమస్య వస్తున్నది. అదే ఎస్. వి. నాయుడు ప్రకటనలోని అంతర్యం!

★

అసలు సంజీవరెడ్డిగారిపై కాంగ్రెస్‌పార్టీలోనే విశ్వాసంలేదని, కేవలం పరిస్థితులు కలిసి రావడంవల్ల నాయకుడైనాడని, కొందరు పలువుర్లు వెలిబుచ్చారు. లోక్‌పార్టీవారు చేరినతర్వాత, వారు ఎటూ అభిప్రాయం వెలిబుచ్చలేని పరిస్థితులను అవకాశంగా తీసుకొని- వారు అలాంటి తీర్మానం ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించినా- విశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్న విషయం పాఠకులకు తెలియనిదికాదు. అలాంటప్పుడు లోక్‌పార్టీవారికి సంజీవరెడ్డిగారి నాయకత్వంపై ఎట్లా విశ్వాసముంటుంది? అదీగాక అసలు కాంగ్రెస్ సభ్యులైన శంకరరెడ్డి, పట్టాభిరామారావు, వేమారెడ్డి ప్రభృతులకు కూడా సంజీవరెడ్డిగారి నాయకత్వం అంగీకారం కాదు. పార్టీ నాయకత్వానికి సంజీవరెడ్డిగారితో శంకరరెడ్డిగారు పోటీచేసి ప్రయత్నించిన విషయంకూడా పాఠకులకు తెలియనిదికాదు. అదీగాక, లోక్‌పార్టీవారు కాంగ్రెస్‌లో చేరిన తర్వాత, శంకరరెడ్డిగారు తిరిగి నాయకుణ్ణి ఎన్నుకోడం సబబని సూచించివున్నారు కూడా. వీటన్నిటినిబట్టి- యిటీవల వినవస్తున్న కేకలంటే- సంజీవరెడ్డిగారికి కాంగ్రెస్‌పార్టీ అండకూడా లేదనే స్పష్టమౌతుంది.

★

సంజీవరెడ్డిగారు తనపార్టీ నాయకత్వాన్ని ● కొరకు 6 వ పేజీలో

### ఆంధ్రరాష్ట్ర నిర్మాణ వార్తలు, విశేషాలు

- ★ ఆంధ్రరాష్ట్ర ప్రత్యేకాధికారి శ్రీ చందూలాల్ త్రివేది 6 తేది మద్రాసు చేరుకున్నారు.
- ★ కర్నూలు నిర్ణయమే ఖాయమని, అక్టోబరు 1 తేదికి రాష్ట్రం ఏర్పడటం తథ్యమని వార్త.
- ★ త్రివేదికి సహాయంగా శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు ప్రత్యేకంగా నియమింపబడ్డారు.
- ★ ఆంధ్రరాష్ట్ర ప్రారంభోత్సవం ప్రధాని శ్రీ జవహర్ చేతిమీదుగా జరుగుతుంది.
- ★ ఆంధ్రరాష్ట్రబిల్లు 10 తేది పార్లమెంటులో ప్రవేశపెట్టబడుతుంది.
- ★ ఢిల్లీకి పోయివుండిన సంజీవరెడ్డి, ప్రకాశంపంతులుగారలు తిరిగి వచ్చారు. ఆచార్యరంగా, తెన్నేటిలు మాత్రం అక్కడేవున్నారు.
- ★ అనధికారులతో ఏర్పడుతుండన్న సలహాసంఘం (ముగ్గురు మంత్రులు) ఏర్పడవచ్చని త్రివేది వెలిబుచ్చారు.


# రైతులకందుబాటుగా విపరీతమైన తగ్గింపు!

మీకు రెండింతలు పంట రావాలంటే మీ భూములకు ఎముకల జవ వేయండి
ధర తిరుగా విపరీతంగా తగ్గించాము — యిది పైర్లకు బలే సహాయకారి!

| ఎముకల జవ | పాత ధర | క్రొత్త ధర |
|---|---|---|
| 112 పౌ. బస్తా | రూ. 12-0-0 | 10-0-0 |

## స్టాకు కొద్దిగావుంది : రైతులు త్వరపడాలి

షరా:- ముందుగా ఆర్డరిచ్చిన నెల్లూరులోగూడా సప్లయి చేయగలము.

## ఆంధ్రబోన్‌మీల్ ఫర్టిలైజర్ కంపెనీ - ఆఫీసు : నెల్లూరు



గత 21 తేదీ నెల్లూరు పెద్దాసుపత్రిలో శ్రీ నన్నపురెడ్డి కృష్ణారెడ్డిగారిచే నిర్మింపబడిన పిల్లలవార్డు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం. దాత శ్రీ కృష్ణారెడ్డి గారిని, ప్రారంభోత్సవం జరిపిన కలెక్టరు శ్రీ హెచ్. సాంబమూర్తి, అధ్యక్షత వహించిన శ్రీ గోపాలరెడ్డి, జిల్లామెడికల్ ఆఫీసరుగార్లను చిత్రంలో చూడవచ్చు.

# దక్షిణఇటలీలో వ్యవసాయ సంస్కరణాలు

## ఎంతో వెనుకబడివున్న కాలబ్రియారాష్ట్రంలో అభ్యుదయసాధన

కొలది సంవత్సరాల క్రితంవరకూ దక్షిణ ఇటలీలోని కాలబ్రియారాష్ట్రం చాల వెనుకబడివుండేది. ఇటీవల సంవత్సరాలలో ఆరాష్ట్రం బాగా అభివృద్ధి చేయబడింది. ఆ రాష్ట్రంలో సాధించబడిన అభ్యుదయాన్ని స్వయంగా చూడడానికి అనేకమంది అక్కడికి వెడుతున్నారు. ఈ అభ్యుదయానికి ప్రధాన కారణం అక్కడ అమలుజరుపబడిన వ్యవసాయ సంస్కరణలు. అక్కడ వ్యవసాయ సంస్కరణలు పెద్ద ఎత్తున అమలు జరుపబడడంవల్ల భూకంపంవస్తే భూమి కంపించినట్లు అక్కడి భూమియొక్క పూర్వ స్వరూపం పూర్తిగా మారిపోయింది.

కాలబ్రియా రాష్ట్రంలోని 40 కేంద్రాల నుంచి యువ వ్యవసాయ ప్రవీణులు ఈ క్రొత్త సంస్కరణలను అమలుపరుస్తున్నారు. ఒకప్పుడు పాడుపడివున్న ప్రాంతాలు ఇప్పుడు పంట భూములుగా తయారు కాగలవని వారు చెప్పుతున్నారు. రోమ్‌లోని వ్యవసాయ శాఖల డైరెక్టరు, సైలా అథారిటీ ప్రెసిడెంటు అయిన డాక్టర్ కార్లో కాంటినీకూడా ఆ రాష్ట్రంలో అపూర్వమైన వ్యవసాయాభ్యుదయం సాధించబడగలదని చెప్పుతున్నారు.

యువ వ్యవసాయ ప్రవీణులు తమ విధి బాధ్యతలను అమితోత్సాహంతో నిర్వహిస్తున్నారు. వారు నిర్వహిస్తున్న కార్యక్రమం




క్రొత్త సృష్టిగా భావించబడుతున్నది. అట్టి మహత్తర కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తమకు కలిగినందుకు వారుచాల ఆనందిస్తున్నారు.

### స్థానిక సమస్యకాదు

కాలబ్రియా ద్వీపకల్పంలో మధ్య భాగంలోగల అరణ్యాలతోకూడిన అపినైన్ పర్వతాలనుంచి ఇప్పుడు అమలు జరుపబడుతున్న స్కీముకు సైలా స్కీము అనే పేరు వచ్చింది. ఆ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూమివున్నది. జనాభా 8,60,000. అందులో 1,60,000 ఎకరాలభూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది. భూమిలేని రైతుకుటుంబాలకు 12 ఎకరాల ఖండాల చొప్పున 14,000 మంది రైతులకు భూమి పంచిపెట్టబడింది. స్వల్ప భూమిగల రైతులకు చిన్నచిన్న ఖండాలు ఇవ్వబడ్డాయి. సైల కోర్పొరేషనుకు అంతేలు తీర్మానించినట్లుగా నిర్ణయించబడినసైలా కాలబ్రియా రాష్ట్రం ఎదుర్కొంటున్న గడ్డు సమస్య ఒక్క భూమి పంపకంతో పరిష్కారం కాజాలదని నిరూపించడానికి పేర్కొనబడ్డాయి. బంజరుగా పడివున్న భూమినంతను పంట భూమిగా మార్చడానికి అవకాశమున్నది. సైలాలోని పెద్ద భూస్వాముల భూములు అరణ్య ప్రాంతంలో వున్నాయి. ఆ భూములలో బంగాళా దుంపలు మాత్రం పండుతాయి. ఇప్పుడా భూములు రైతులకు ఇవ్వబడినందున వారు ఆ భూములలో ఎక్కువ కష్టపడి పని చేయవలసి వున్నది.

ఆ ప్రాంతంలో రైతులకు 10 వేల ఇళ్లు నిర్మించడానికి తలపెట్టబడింది. అందులో కొన్ని మాత్రమే పూర్తి అయినందువల్ల రైతులు ప్రతి రోజూ తమ ఇళ్లనుంచి ఆ భూములవద్దకు చాలా దూరం నడచి వెళ్లవలసి వస్తున్నది.

బంజరుగా పడివున్న భూములను పంట భూములుగా మార్చడానికి మానవులందరికీ యోగ్యమైన ప్రాంతంగా తయారుచేయడానికి విశేషకృషి ఎక్కువధనం అవసరమైవున్నాయి. అంతేగాక అనేక శతాబ్దాలుగా భూస్వాములతోను, రైతులతోను లేకించిపోయిన మూఢ విశ్వాసాలను తొలగించడంకూడ కష్టమైనపనే. పూర్వం వేలకొలది ఎకరాలున్న భూస్వాములందరికీ ఇప్పుడు 600 ఎకరాలుమాత్రం మిగిలింది. ఈక్రొత్త విధానంవల్ల వ్యవసాయసమస్య తీవ్రం కాగలదని భూస్వాములంటున్నారు. చిన్న రైతులు కూలివాళ్లను పెట్టుకోలేరనీ, వాయిదాపడి తరచు సంఘటనలు జరిగినా అమ్ముకోడానికి మిగలదనీ, భూస్వాములు వాదిస్తున్నారు. రైతులు తమకివ్వబడిన భూములు చాల తక్కువనీ, అదేగాక తమఇళ్లకు చాల దూరంలో వున్నవనీ ఫిర్యాదుచేస్తున్నారు. భూమి అసలే లేనివారికి మరీకోపంగావున్నది.

### అభ్యుదయం తథ్యం

కాలబ్రియాలో గృహనిర్మాణ కార్యక్రమం అతివేగంగా సాగుతున్నది. ఎక్కడచూచినా క్రొత్తరోడ్లు, ఆనకట్టలు, ఫ్యాక్టరీలు, ఎలక్ట్రిక్ దీపాలు కనిపిస్తాయి. దక్షిణఇటలీ పురోభివృద్ధికి నిర్ణయించబడిన నిధినుంచి ఎక్కువమొత్తం ఈ కార్యక్రమానికి వ్యయపరచబడుతున్నది. కాలబ్రియాలో తొలిసారిగా ఇటుకలు, సిమెంటు, కిటికీచట్రాలు తయారుచేయబడుతున్నాయి.

— రచన —

అనీటహేర్ మెకార్మిక్

నిరుద్యోగసమస్య ఇప్పటికీ తీవ్రంగా వున్నది. వ్యవసాయసంస్కరణలు కొంతవరకు ప్రయోజనంకలిగించాయి. ఒకప్పుడు నిరుపయోగంగా వున్న ఆరాష్ట్రం ఇప్పుడు దారిద్ర్యం నుంచి బయటపడిందనీ, దక్షిణ ఇటలీలో ఆరాష్ట్రం ప్రముఖపాత్రవహించగలదనీ భావించబడుతున్నది.

అమెరికాచేసిన ఆర్థిక సహాయంవల్లనే ఆరాష్ట్రంలో అభ్యుదయం సాధించబడినందున ఆ విషయం అమెరికనులకు ఎక్కువ ఆహ్లాదాన్ని కలిగిస్తున్నది. యూరప్ పునరుద్ధరణ సహాయ కార్యక్రమనిధినుంచి దానికి ధనసహాయం చేయబడింది.

ప్రపంచంలోకల్లా చిన్నదైన టేప్ రికార్డర్, రేడియో, ఒక కొనుగోలుదారు తయారుచేయబడింది. 6 అంగుళాల పొడవు, 1½ అంగుళాల ఎత్తుగలది, న్యూయార్కు ఎమర్సన్ రేడియో, అండ్ ఫోనోగ్రాఫ్ కార్పొరేషనువారు తయారుచేశారు. దీని ఖరీదు 40 డాలర్లు వుంటుంది.

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణడిపో.

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, వదరివాతం, చచ్చు తిమ్మిర్లను తగ్గించుటకు గ్యారంటీగలదువ్వను. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధములమాత్రమే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - ఉచితముగనంపిన పత్రికంచములో లేదు—

ఒక వారంకు ఔషధము రు 7-0-0 లు ప్యాకింగ్ పోస్టేజి వేరు

"ఆయుర్వేదభేషక్" - "వైద్యవిశారద" "భిషక్" కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222 కాకర్లవారివీధి - తెనాలి

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.

పిల్లల లివర్ & ప్లీహను వ్యాధులను నివారింపను.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నెం 3251 నెం

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల సూర్యవీధి - కుంభకోణము.

అన్ని మందుల షాపులలోను దొరుకును

